NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2008

# TELUGU HOME LANGUAGE: PAPER II

Time: 2½ hours | 80 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This paper consists of 8 pages.
2. Read the instruction to each question carefully.
3. Answer all questions taking note of any choices given.
4. All answers in **TELUGU**.

---

IEB Copyright © 2008

## A. పద్యములు

1. క్రింది ఇచ్చిన నాలుగు పద్యముల నుండి ఏవైనా రెండు పద్యములకు అర్థము వివరించి, వానిలోని నీతిని వ్రాయండి.

1.1 ***కూరిమిగల దినములలో***
***నేరము లెన్నడును గలుగనేరవు మరి యా***
***కూరిమి విరసంబైనను***
***నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!***

1.2 ***అనువుగానిచోట నధికులమనరాదు,***
***కొంచెముండుటెల్ల కొదువ గాదు***
***కొండ అద్దమందు కొంచెమై యుండదా ?***
***విశ్వదాభిరామ వినుర వేమ.***

1.3 **ఏ** దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము

1.4 తనువున విరిగిన యలుగుల
ననువున పుచ్చంగ వచ్చు; అతి నిష్ఠురతన్
మనమున నాటిన మాటలు
వినుమెన్ని యుపాయములను వెడలునె? యధిపా!

IEB Copyright © 2008

పైన ఇచ్చిన <u>ఏ రెండు</u> పద్యములకయినా చిన్న
వ్యాసాములు వ్రాయండి. మీ వ్యాసములో ఆ
పద్యమును వ్రాసిన వారు/శతకం, ఆ పద్యము
యొక్క అర్థం మరియు ఆ పద్యములో నీతి ఉండాలి.
మీరు ఏ పద్యముపై వ్యాసము వ్రాస్తున్నారో ఆ
పద్యము యొక్క <u>మొదటిలైను</u>పైనహెడ్డింగా
వ్రాయండి. (20)

2. **చూడని పద్యం**

ఈ క్రింది పద్యమును చదివి పశ్నలకు
జవాబులు వ్రాయండి :

# సంక్రాంతి

1. వచ్చింది ! వచ్చింది ! సంక్రాంతి !
తెచ్చింది ! తెచ్చింది ! నవకాంతి !!
ముత్యాల ముగ్గులు
ముంగిళ్ళు నిండాయి
ముగ్గుల్లో గొబ్బిళ్ళు
ముచ్చటలు గొల్పాయి !

2. హరిదాసు గీతాలు
ఆనంద మందించు
బసవన్న నాట్యాలు
కనువిందు కల్గించు

3. పశువులకు పూజలూ
బహుశ్రద్ధతో జరుగు
భోగి మంటల వెలుగు
చూడ హర్షము కలుగు

4. పంటసిరులింటింట
దండిగా నిండేను
పండగల సరదాలు
పంచు ఆనందాలు.
వచ్చింది ! వచ్చింది ! సంక్రాంతి !
తెచ్చింది ! తెచ్చింది ! నవకాంతి !!

2.1 సరైన క్రియా పదాలతో ఖాళీలను పూరించండి.

2.1.1 నేను నిన్న రాత్రి సినిమా ........................................... (చూచు) (1)

2.1.2 కమల రేపు ముగ్గులు ........................................... (వేయు) (1)

2.1.4 కోయిల మధురంగా ........................................... (పాడు) (1)

2.1.5 నేను, రవి, బాషా సాయంత్రం ఆటలు........................................(ఆడు) (1)



పై బొమ్మలు చూడండి. కింది పదాలు ఉపయోగిస్తూ సంక్రాంతిని గురించి రాయండి.

ముంగిళ్ళు , కీర్తనలు , నాట్యాలు , హర్షం, ధాన్యం, గాలిపటాలు. (6)

**30 marks**

## B. నవల

(ఈ క్రింది నవలల నుండి ఏదైనా **ఒక నవల** గురించి వ్రాయండి)

1. మీరు చదివిన ఒక మంచి ప్రముఖ నవలను (తెలుగు నవల) మీ సొంత వాక్యములలో 1½ పేజీలకు మించకుండా వ్రాయండి. (25)

## లేక

2. ఈ క్రింది ఇచ్చిన పేరా "రామాయణం" లోనిది. అది చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

గోదావరి తీరాన పంచవటి చేరుకొని అక్కడ పర్ణశాల నిర్మించుకొని జీవన గడుపసాగారు. కొంత కాలం తరువాత రావణుని చెల్లెలు శూర్పణఖ శ్రీరాముని చూచి తన్మయత్వంతో



పెళ్ళాడమని కోరింది. నాకు భార్య ఉన్నదని లక్ష్మణుని దగ్గరకు వెళ్ళమనిచెప్పారు. అంతట లక్ష్మణుడు దానికి బుద్ధి చెప్పాలని ముక్కు చెవులు కోసి వేశాడు. శూర్పణఖ ఏడుస్తూ తన అన్న రావణుని దగ్గరకు వెళ్ళి సీత అందం గురించి వివరంగా చెప్పి "నీ చెల్లికి జరిగిన పరాభవానికి ఆమెను చెరపట్టి నీ చెల్లెలు మనస్సు శాంతింపచేయి" అని మొరపెట్టుకున్నది శూర్పణఖ.

## ప్రశ్నలు:

2.1 రామాయణాన్ని వ్రాసిన వారెవరు ? (1)

2.2 శ్రీరాముడి తండ్రి ఏ దేశానికి రాజు ? ఆయన పేరేమిటి? ఆయనకి ఎంత మంది భార్యలు? (2)

2.3 సీతాదేవి తండ్రి పేరేమి ? ఆయన ఏ దేశానికి రాజు ? (2)

2.4 శ్రీరాముడి పెండ్లి ఎలా జరిగింది ? మీ సొంత మాటలలో వ్రాయండి. (2)

2.5 పైన ఇచ్చిన పేరాలో మారీచుడు ఏ విధంగా శ్రీరాముని మోసం చేసాడో వ్రాయండి. (5)

2.6 శూర్పణఖ రావణుని చెల్లెలు. ఆమెకు జరిగిన అవమానం గురించి వ్రాయండి. (3)

2.7 ఆంజనేయుడు ఎవరు? సీతను వెతకడంలో ఆయన ఎలా సహాయ పడ్డాడు ? (5)

2.8 సీతను కనుగొన్నాక జరిగిన కథను "రామపట్టాభిషేకం" వరకు వివరంగా వ్రాయండి. (5)

**25 marks**

IEB Copyright © 2008

## C. నాటకం

1. "కన్యాశుల్కం" నాటకం గురించి వివరంగా 1½ నుండి 2 పేజీలకు మీ సొంత మాటలలో వ్రాయండి. (25)

## లేక

2. "పుత్తడి బొమ్మ పూర్ణమ్మ" నాటకంలో చిన్న సారాంశము క్రింది ఇచ్చాము. ఆ నాటకమునకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

ఆటల పాటల తోటికన్నియలు
మొగుడు తాతయని కేలించ
ఆటల పాటల కలియక పూర్ణమ
దుర్గను చేరి దుఃఖించె.

కొన్నాళ్లకు పతి కొని పోవచ్చెను
పుత్తడి బొమ్మను పూర్ణమను
చీరెలు సొమ్ములు చాలగ దెచ్చెను
పుత్తడి బొమ్మకు పూర్ణమకు.

IEB Copyright © 2008 

## ప్రశ్నలు

2.1 ఈ నాటకం వ్రాసిన వారెవరు ? (2)

2.2 పూర్ణమ్మ తండ్రి వృత్తి ఏమిటి ? (2)

2.3 పుర్ణమ్మ ఏ దేవునికి/దేవతకు ఎక్కువ పూజ చేసేది ? (2)

2.4 ఈ నాటకంలో ఉన్న పాత్రలు ఎంతమంది ? ముఖ్య పాత్రలనే వ్రాయండి. (2)

2.5 ఈ నాటకం దుఃఖభరితమయినా లేక ఆనందభరితమయినదా ? (2)

2.6 పైన ఇచ్చిన సారాంశము ముందు జరిగిన కథ ఏమిటి ? (5)

2.7 ఆ తరువాత జరిగిన కథ ఏమిటి ? (5)

2.8 "కనాశుల్కం" మీద "వరకట్నం" పైన మా అభిప్రాయాన్ని 5 వాక్యములలో వ్రాయండి. (5)

**25 marks**

**Total: 80 marks**

IEB Copyright © 2008